## 1985 రక్తాక్షి సంక్రాంతి కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

ఆ రాత్రి ఇంటిలో కరెంట్ లేదు. గదిలో మధ్య టీపాయ్ పైన ఆరు కొవ్వొత్తులు ఆ గది అంతటికీ కాంతిరేఖలు ప్రసరించుతూ ఉన్నాయి. అవి అతనే వెలిగించి స్టాండ్‌లో అమర్చాడు.

నేను నా చేతిలోని పుస్తకంలోకి చూస్తూ కూర్చున్నాను. అతని ఉనికిని ఏ మాత్రం గమనించడంలేదని తెలియచెయ్యటానికే ఆ మసక వెలుతురులో ఆ పుస్తకంలోని పేజీలు తిరగేస్తూ కూర్చున్నాను.

గదిలో గోడలకు వేసిన నారింజ రంగుతో కొవ్వొత్తుల కాంతి పోటీపడు తోంది. ఆ పోటీ అతని ముఖంపై ఎర్రగా ప్రసరిస్తోంది. అతను సూట్‌కేస్ సర్దుకుంటూ వున్నాడు. క్రీం కలర్ షర్ట్ వెనుక మసక వెలుతురులో కండలు తిరిగిన శరీరం కనిపిస్తోంది. ఏమాత్రం శ్రమ లేకుండా వంగి సునాయాసంగా చక చకా తన వస్తువులు సర్దుకుంటున్నాడు. కొంత సేపటికి ఆ సర్దటం పూర్తిచేసి మంచంపైన కూర్చుని కాళ్ళకు సాక్స్ తొడుక్కుంటూ నాకేసి చూశాడు.

నేను చప్పున చూపులు దింపుకుని పుస్తకం చూడసాగాను. మసకవెలుతురులో నా పెంకితనాన్ని ఓసారి చూసి బూట్లు తొడుక్కుని లేచినుంచున్నాడు. ఆ మెరిసే బూట్లు రెండడుగుల్లో గుమ్మాన్ని చేరుకుని అక్కడే నిమిషం సేపు ఆగాయి.

"చెప్పి వెళ్ళటం ధర్మమని చెబుతున్నాను నేను కెనడా వెళుతున్నాను. ఇంకో సంవత్సరందాకా రాను. నీ మొండితనం చూసి విసిగిపోయాను. నీకి పెళ్ళి ఇష్టం లేదని చెప్పే సాకులేవీ సరిఅయినవి కావు నీ అంత మూర్ఖురాలీ ప్రపంచంలోనే ఉండదు, ఆ టేబుల్ పైని కవర్‌లో నా సంతకాలు చేసిన కాగితాలు ఉన్నాయి. నిర్ణయం నీకే వదిలివేస్తున్నాను. గుడ్‌బై" కరకుఖంఠంతో మూడేళ్ళ వివాహబంధాన్ని ముచ్చటగా పరిష్కరించి వెళ్ళిపోయాడు

అప్పటిదాకా రోషకషాయిత నేత్రాలతో పరికిస్తున్న పుస్తకం ఒక్కసారి మూతపడింది. ఒక్కసారిగా విస్తుపోయాను. అతడు కెనడా వెడుతోన్న సంగతి ఇపుడే కొత్తగా తెలియటంతో నా మనసు అర్ధం కాని ఆలోచనతో కలత చెందింది. చప్పున లేచి టేబుల్ పైని కాగితాలు తీసి చూశాను. అవి నిజంగా విడాకుల పత్రాలే.

బయట కారు వెళ్ళిపోయింది. ఆ మసక వెలుతురులో నెమ్మదిగా మంచం పైన కూర్చుండిపోయాను. నిజంగా అతను ఇలా వెళ్ళిపోవటాన్ని కలలో కూడా ఊహించ లేదు ఒక్కసారిగా నా మనసు అంతులేని ఆవేదనలో మునిగిపోయింది. అతనలా వెళ్ళిపోవడానికి నేనే కారణం. అతనంటే ప్రేమే. కానీ కోపమంతా నాకసలు ఇప్పుడే పెళ్ళంటే ఇష్టం లేదు. కానీ నా ఇష్టానికి విలువ ఇవ్వకుండా నాన్న పెళ్ళి చేసేశారు. అతనికి కూడా ముందే చెప్పాను. కానీ అతనూ నా మాటను వినలేదు. ఇక నా మొండితనం విజృంభించి అతన్ని సాధ్యమైనంతవరకూ కష్టపెడుతూనే వచ్చాను. కానీ ఇప్పుడిప్పుడే అతనిపై ప్రేమ చిరు మొలక లేస్తోంది. ఇంతలో ఓ గొడవ రేగింది. అలాంటివి మూడు సంవత్సరాలలో ఎన్నో చవి చూశాడు. కానీ ఈసారి పూర్తిగా విసిగిపోయాడు. అందుకే అలా వెళ్ళిపోయాడు. మొలకలేసిన ప్రేమ ఇప్పుడు ఎండిపోతుంది. అంతరంగంలో సుడులై తే తిరుగుతోంది కానీ నా పాపిష్ఠి కన్నుల్లో ఒక్క చుక్కకూడా రాలలేదు.

* * *

ఆ రాత్రే అతను సంతకాలుచేసిన కాగితాలు చించిపారేశాను. సంవత్సరం ఇట్టే గడిచిపోయింది. నాకు మాత్రం ఎంతో బరువుగాను, భారంగానూ గడిచాయి.

అతని ఉత్తరాల కోసం ఎదురు చూసే దానిని. ఆన్నీ నాన్నకే వ్రాసేవాడు. వాటిని చదివి ఊరుకునే దాన్ని. నాన్నే వాటికి జవాబులిస్తూ వచ్చారు.

ఓ రోజు ఓ ఉత్తరం పుచ్చుకుని నాగదిలోకి వచ్చి "ఇదంతా నిజమేనా? నీ మొండితనంతో ఏం సాధించగలవు?" గంభీరమైన కంఠస్వరంతో నాన్న అడిగారు.

నేను తలను కొంచెంకూడా ఎత్తకుండా అలాగే కూర్చుండిపోయాను.

ఆయన చాలా కోపంగా "సరే అయితే! ఆ కాగితాలమీద నీ సంతకం కూడాచెయ్యి. త్వరలోనే వస్తాయి విడాకులు" అన్నారు.


నేను తల ఎత్తకుండానే "చెయ్యను" అని మాత్రం అన్నాను.

ఆయన మరింత మండిపడి "ఏం? ఎందుకని" అన్నారు.

"అవి చింపేశాను" ఆ మాట అన్న తరువాత నా కంఠం పూడుకుపోయింది.

ఆయన నా పక్కన కూర్చుని సముదాయిస్తూ నా భవిష్యత్తు గురించి, అతని మంచితనం గురించి చాలా ఓపికగా వివరించి నన్ను నా ఆలోచనలకు వదిలేసి వెళ్ళిపోయారు.

ఇది జరిగిన నాలుగు వారాలకు అతను నాకు రాసిన ఓ ఉత్తరం వచ్చింది. చాలా ఆత్రంగా దాన్ని చించి చదివాను. నేను విడాకుల పత్రం చింపేశానని తెలిసిందట. ఇంకో వారంలో ఇండియా వస్తున్నాడట.



వచ్చిన తరువాత మరోదానిమీద సంతకం చేసిస్తానని వ్రాశాడు.

రెండుసార్లు. మూడుసార్లు ఆపై చాలా సార్లు చదివాను. అది అతను సీరియస్‌గానే వ్రాశాడు. తల వంచుకుని ఆ ఉత్తరం చింపుతూ కూర్చున్నాను. ఆ క్షణాన నా ఆలోచనలకు బలమైన ఊపిరి ఆగి పోయింది.

* * *

కారుని తిన్నగా పార్కింగ్‌లో ఆపాను. అక్కడిదాకా వెళ్ళనైతే వెళ్ళాను కానీ కారుదిగి విమానాశ్రయం లోపలికి వెళ్ళటానికి మాత్రం నా కాళ్ళు ఉత్సాహం



# నేను

పి.గోపీచంద్

చూపలేదు. అలా కారులోనే కూర్చుండి పోయాను అతనికోసం లోపలకు వెళ్ళాలంటే అభిమానం అడ్డుపడుతోంది.

నా కారు తరువాత మరింకా ఎన్నో కార్లు వచ్చి ఆగాయి. కొందరు దండలతో. కొందరు కెమెరాలతో లోపలికి వెళుతున్నారు. నేను మాత్రం స్టీరింగ్‌పై చేతులుంచి అర్థంకాని ఆలోచనలతో బయటకు చూస్తూ ఉండిపోయాను.

మరో అరగంటకు ప్రయాణీకులు

బయటకు వచ్చారు. వారికోసం వచ్చినవాళ్ళు. గులాబీ దండలు. నవ్వులు. అన్నిరకాల ఆకర్షణలతో ఒక్కసారే పరిసరాలకు వెలుగు రేకలు వచ్చాయి.

అతని చేతిలో గులాబీల దండ. వడివడిగా నడుచుకుంటూ నా వెనుక ఉన్న కారు దగ్గరకు వెళ్ళిపోయాడు. అతని వెనుకనే అతని కంపెనీ డైరెక్టర్లు. నన్ను

# స్వరలహరి

పంచదార రుచిని మించిన మాత్రలు
వెన్న సున్నమైన పిండిపాలు
నీతిలేని రాజనీతి ప్రసాదాలు
నీదనీస నినిధ నీసనిదని.

* * *

నాటి మేళములకు నేటి నాట్యాలకు
భేదమేమియన్న వాదమేల
ఆట నాటి తీరె పాటనే ప్లేబాకు
గగ మామదాని గామదావి.

* * *

పైసలెక్కువైన వ్యాధులు పెద్దవౌ
వైద్యులన్న వారు బ్రతుకవలదె!
మనకు చేయు జలుబె ఘనుల న్యుమోనియా
మానిసీమ మాని మాని నిమను.

* * *

మంత్రివరులు తరుచు మారుచుందురు గాని
కాగితాలు, ఫైళ్ళు కదలబోవు
అల, కబంధ బంధమగు రెడ్డు టేపుతో
బిగిసిపోయి, రూల్సు పెరిగి-దసస

* * *

శాంతి సమత గలవు చాలగా స్వప్నాల
లోన, పుస్తకాలలోన, సభల
వేదికలనుగూడ వినిపించు తరుచుగా
అంతెసుమ్మి మనకు ప్రాప్తి-సరిగ

* * *

సుతకు పెళ్ళి చేయు వెతకంటె చదివించు
టే సుఖమ్మటంచు నెంచె నొకడు
చదువు ఖర్చుకూడ వదిలించగా నామె
లేచిపోయె నిపుడు-రీగమపమ.

* * *

షాపులోన చూడ చక్కని చీరయే.
కొన్న వెనుక వట్టి గుడ్డ ముక్క-
తనది కాక ముందు ఘనమైన వస్తువే
వెనుక వృథగ గానిపించు-దగగ

* * *

పెన్ను లాగు కొనియె చిన్నారి మరదలు
వాచి బావమరిది పాడుచేసె.
బాకిపెట్టె మామ పేకాటలో వంద
వందగయ్యె చాల దండగ-దగ.

కీర్తిశేషులు పంతుల శ్రీరామశాస్త్రి

చూస్తాడన్న ఆశతో స్టీరింగ్ మీద చేత్తో గీస్తూ తలవంచుకొనే ఉన్నాను. కానీ అతను చూడలేదు. వెనుక కారు స్టార్ట్ అయిన శబ్దం వినిపించింది. అది పక్కగా వెళుతూండగా చూశాను. అప్పుడే అతను అద్దం దించుతూ నన్ను చూశాడు.

కొన్ని నిమిషాలసేపు నా మనసు మొద్దుబారి పోయింది. ఆ కారు ఆగకుండా వెళ్ళిపోయి అప్పటికి పావుగంటగడిచిపోయింది.

* * *

లోపలికి వస్తున్న నాకు అడ్డంగా నించుని "ఒక్కదానివే వచ్చావేం? అతను రాలేదా?" అని నాన్న అడిగారు.

నేను ఏమీ సమాధానం చెప్పకుండా లోపలకు వెళ్ళిపోయాను. ఆయన నాకేసి వింతగా చూస్తూ ఉండిపోయారు.

నేను కుర్చీలో తల వెనక్కు వాల్చి ఆలోచిస్తున్నాను. ఆ గదిలో గోడలకు వేసిన రంగు, టేబుల్ పైని లేసులతో అల్లిన క్లాత్, వాల్ పేపర్లు, ఆ గదిలోని వస్తువులన్నీ అపురూపమైనవే- ప్రస్తుతం నేను తప్ప. నా హృదయం లోపల సన్నని బాధ మొదలైంది. అది నెమ్మదిగా విస్తరించి మొత్తమంతటా ఆవహించింది. అది చాలా గోప్యంగా అంతర్భాగంలోనే ప్రవహిస్తోంది. ఆ బాధను వెలికిరప్పించే సులువైన మార్గం నాకు తెలియలేదు. అంతటి అభిమాన రహితమైన పనికి నాలోని ఏ అణువు నా ప్రాణముండగా ఉత్సాహం చూపదు.

నాన్న నా గదిలోకి వచ్చి "లోపలకు వెళ్ళి పలకరిస్తే ఏం పోయింది. నీకింత మొండితనం ఎలా వచ్చింది? అతను రాత్రికి ఇంటికి వస్తానని ఫోన్ చేశాడు." అన్నారు.

నా హృదయంలో ఏమూలో దాచుకున్న ప్రేమ ఛాయలు ఆ క్షణంలో చెరిపేసుకున్నాను. అభిమానం వేయి పడగలెత్తి బుసలు కొడుతోంది. నాన్న ప్రశ్నకు ఏ మాత్రం సమాధానమిచ్చే ప్రయత్నం చేయలేదు. అతని కోసమే నేను విమానాశ్రయానికి వెళ్ళాను. నాకతనిపై ప్రేమ ఉంది. అతను నన్ను అర్థం చేసుకుంటాడని అనుకున్నాను. కానీ నన్నతను గుర్తించలేదు. నేను సిగ్గు విడిచి నా ప్రేమను ప్రదర్శించడం నాకు చేతకాలేదు.

ఆ సాయంత్రం దాకా నేను నా గది దాటి బయటకు రాలేదు. నా ఆలోచనలు అనేక అవతారాలు దాల్చి నన్ను బాధించాయి. ప్రతి ఒక్క ఆలోచనను గమనించి చూస్తే ప్రతి ఆలోచనలోనూ అతనే చోటు చేసుకున్నాడు. నా ప్రవర్తన అతనిపై

అంతులేని కోపాన్ని చూపిస్తోంది. లోపల వెర్రి మనసు అతనిపై నా ప్రేమను చూపి వెక్కిరిస్తోంది. నిజంగా నేనెంత మొండి దాన్ని?

చీకటి పొరలు కమ్ముకునే వేళ అభిమానం మూడు పువ్వులు ఆరు కాయలై వృద్ధి చెందగా, నేను అపురూపంగా అలంకరించుకుని క్రిందకు దిగివచ్చి సోఫాలో కూర్చున్నాను.

నాన్న నా కెదురుగా కూర్చుని నాకేసి ఓ నిమిషం చూసి "ఈ ప్రపంచంలో దేవినైనా తెలుసుకోగలం కానీ నీ మనసు తెలియడం కష్టం సుమా!" అన్నారు.

నేను సిగ్గుపడలేదు. నవ్వలేదు. ఆ మాటకు సమాధానమివ్వక తలవంచుకుని కూర్చుండిపోయాను.

అతని కారుపోర్టికోలోకి వచ్చి ఆగింది.




నాన్నలేచి బయటకు వెళ్ళారు. నేనలాగే సోఫాలో కూర్చుండిపోయాను. ఇద్దరూ కలసి లోపలకు వచ్చారు. నేను తలఎత్తి చూశాను. ఓ క్షణం అతను నాకేసి చురుగ్గా చూసి తలత్రిప్పుకుని నాన్నతో మాటల్లో పడిపోయాడు. అతని ప్రవర్తనలో గాంభీర్యం స్పష్టంగా కనిపించింది.

మధ్యలో నాన్న కల్పించుకొని "వెళ్ళి భోజనం రెడీచెయ్యమ్మా!" అని చెప్పారు.

నేను లేచి అన్నీ రడీ చేశాను. ఇద్దరూ లోపలికి వచ్చారు. నాన్న నన్నూ బలవంతంచేసి భోజనం చెయ్యమని చెప్పారు. నేను అన్నం కెలుకుతూ కూర్చుండిపోయాను. వారిద్దరూ మాటల్లో పడిపోయారు. నా ఉనికినే మరచిపోయిన వాళ్ళను క్రోధం దిగమ్రింగుకుని గమనిస్తూభోజనం చేశాను. భోజనమైపోగానే ఇద్దరూ పైన బాల్కనీలోకి వెళ్ళారు.

అతను నాతో ఒక్క ముక్క కూడా

మాట్లాడలేదు. అతని గంభీర ప్రవర్తనతో నేను మరింతగా ముడుచుకుని పోయాను. నేను నా అభిమానం చంపుకుని చెప్పదలచిన మాటలు గొంతులోనే ఆగిపోయాయి. ప్రస్తుతం నేను అతనికి చాలా దూరమైపోయాను. ఇక అతనితో నాకు సంబంధం ఉండదు కాబోలు. నాలోని భావాలను అతనికి తెలియచేసే అవకాశమింక జారిపోయింది. నా భావాలు అతనికి తప్ప వేరెవరికీ తెలియ చెయ్యలేను. నాలో నిక్షిప్తంగా దాచుకున్న ప్రేమ నాలోనే శిధిలమైపోతుంది. వాటి రూపురేఖలు, ఆనవాళ్ళు ఇకపై కనిపించవు. గుండెలోని గుబులు ఉబికి సుడులు తిరుగుతోంది. నేను నా హృదయాన్నెంత కఠినంగా వుంచాలన్నా అది వుండటంలేదు.

కొంతసేపటికి నాన్న ఒక్కరే క్రిందకు దిగివచ్చారు. "అతను నీతో మాట్లాడాలని అంటున్నాడు. పైకి వెళ్ళు." అని ఆగి నా ముఖంలోకి చూసి, "ఇది నీ మొండితనంతో రేగినది. నీ జీవితాన్ని నువ్వే చక్కదిద్దుకో. బహుశా ఇదే ఆఖరి అవకాశం" అని వెళ్ళిపోయారు.

* * *

నేను బాల్కనీలోకి వచ్చే గుమ్మం దగ్గర నిలబడిపోయాను. గడపను తాకిన చేతివేలి వుంగరంలోని ముత్యం తళుక్కున మెరిసింది. చంచలంగా ఊగుతున్న చెవి జూకాలలోని ముత్యాలు కాంతిరేఖలు ప్రసరించాయి. మరికొన్ని ముత్యాలు మెడలో చినుకుల్లా, చేతికి గాజుల్లా కాంతిపుంజాలను వెదజల్లుతున్నాయి. జడలోని మల్లెలు హాయిగా నవ్వుతున్నాయి.

కాలిమీద జీరాడుతున్న గోధుమరంగు వెంకటగిరి జరీ చీర కుచ్చెళ్ళు. వాటిపైని వెండి జరీపువ్వులు తెల్లగా మెరిసిపోయాయి. కారు మబ్బులు కమ్ముకున్న నా ముఖంలోకి వెన్నెల కిరణాలు సూటిగా వచ్చి పడుతున్నాయి.

అతను తలఎత్తి చూశాడు. అప్పటిదాకా గంభీరమైఉన్న అతని ముఖంలో ఆ ఛాయలేవీ కొంచెం కూడా కనిపించలేదు. నాలోని ప్రతి కదలికను వెదికి పట్టుకుంటున్నట్లు అతని చూపులు చురుకుగాకదులుతున్నాయి.

అతని చూపులు నా అంతరంగంలోకి సూటిగా ప్రసరించాయి. అతనికి నా మనసు చెప్పాలని ప్రయత్నించాను. కానీ పెదవి విప్పగానే ఉరకబోయే కన్నీళ్ళు నా నోటి నుంచి ఒక్క మాటను కూడా వెలికి రానివ్వలేదు.


"ఇంకో కాగితాలమీద సంతకం చేస్తాలే- బాధపడకు" అన్నాడు.

నేను చప్పున తలఎత్తి చూశాను. అతని కన్నుల్లో నవ్వు చిందులు వేస్తోంది. వాటిలో ఏ మాత్రం గాంభీర్యం లేదని తెలిసిపోయింది.


నా అంతరంగాన్ని పూర్తిగా చదివేసినట్లు చూసి చేతులు రెండూ చాచి "రా రా" అని పిలిచాడు.

ఇక నాలోని అభిమానం, మొండితనం అన్నీ ఓడిపోయాయి. ఒక్కసారిగా వెళ్ళి అతని ఎదకు కరుచుకుపోయాను. అప్పటిదాకా ఎంతో అభిమానంతో నిగ్రహించుకుంటూ వచ్చిన కన్నీళ్ళు సుడులు తిరుగుతూ కనుపాపల లోతుల్లోంచి జలజలా క్రిందకు రాలాయి. అప్పుడిక ఏ మాటా అవసరం లేకపోయింది.

"నాకు తెలుసు నీలాంటి మొండిదాన్ని నేను తప్ప ఈ ప్రపంచంలో ఇంకెవరూ భరించలేరు"- అతను నా పెదవులపై గాఢమైన ముద్రవేస్తూ అన్నాడు.



జీవితం చాలా అపురూపమైనది జీవించండి దర్జాగా



బ్రిల్ క్రీమ్ హెయిర్ డ్రెసింగ్
మీ జీవనశైలికి వన్నె తెస్తుంది.




ఉచితం!

"హౌ టు లుక్ స్మార్ట్ అండ్ ఫీల్ కాన్ఫిడెంట్" అన్న మా చిన్న పుస్తకం కోసం వ్రాయండి.

జాడీ మూత లోపలి కార్క్‌తోపాటు 70 పైసలు స్టాంపు జతపరిచి, ఈ క్రింది చిరునామాకు పంపండి.

హెచ్.ఎమ్.ఎమ్. లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ AJ 55,
1 జైసింగ్ రోడ్, న్యూ ఢిల్లీ-110001

OBM/9705/Tel